# వీరుడు వెంకన్న

ఒకరోజు తెల్లవారేసరికి యీ క్రింది ప్రకటన పేరుబొందిన దినపత్రికల్లో ప్రముఖస్థానంలో ప్రత్యక్ష మయింది.

"ప్రసిద్ధి గాంచిన ఒక సర్కస్ కంపెనీకి తగిన అర్హతలుగల మేనేజరు కావలెను. దరఖాస్తులు యీ ప్రకటన వెలువడిన వారం రోజులలోపుగా మాకు చేరవలెను."

రెండోరోజుకు రెండు వందల యేభై, అయిదవరోజుకు అయిదు వందల ఢెబ్భై... యిలా యిలా యింతై . యింతింతై...దరఖాస్తుల కట్ట పెరిగిపోసాగింది. గడువు ముగిసే సరికి యీసంఖ్య వెయ్యి హద్దును దాటేసింది

దరఖాస్తుదారుల్లో దారాసింగ్‌లు, మహిర సేనలతోపాటు సత్యభామలూ, ఆరతీసహాలు, కోడె రామ్మూర్తులు, ఖాలరాజులు... యెందరో మహానుభావులు వున్నారు. అందులో చాలా మంది ఆ ఉద్యోగం తమకే వచ్చితీరుతుందని అప్పటికప్పుడే యెన్నో ప్రణాళికలు వేసుకోసాగారు.

అభ్యర్థులందరూ ఫలానా తేదీన, యిన్ని గంటలకు తమ ఆఫీసుకు రావలసిందని సర్కస్ కంపెనీవారు తెలియచేశారు.

జీరోఅవర్ రానేవచ్చింది

సర్కస్ కంపెనీ ప్రొప్రయిటర్ వరండాలోకి వచ్చి, ఒక్కసారి కాలరు సర్దుకొని, బ్రీఫ్ కేస్ నుండి కొన్ని కాగితాలు బైటకు తీసి, కండ్లద్దాలు తుడుచుకొని, భావగర్భితంగా అందరి వైపు అటూ యిటూ చూడసాగాడు. ఉత్కంఠ పరాకాష్ఠ అందుకొన్నది. ప్రొప్రయిటర్ గొంతెత్తి "మిరియాల వెంకన్న" అన్నాడు. హేమా హేమీలు తెల్ల మొఖాలు వేశారు. మూలనవున్న వెంకన్న ముందుకు వచ్చాడు అభ్యర్థులందరు ఘెరావ్ చేసేసి "ఏమిటి

పి. వి. యల్. నరసింహారావు



"ఇంతకీ పులి కనిపించటం నిజమేనా?"

చిదంబర రహస్యం?" అని ప్రశ్నల బాణాలు గుచ్చసాగారు. వెంకన్న ఒక చిన్ననవ్వు నవ్వి జేబులోవున్న సర్టిఫికేట్ నకలు ఒకటి తీసి అందరి ముందూ వుంచాడు.

అందులో వున్నవి రెండే రెండు ముక్కలు. ఒకటి, యితడు బెజవాడలో గత రెండు దశాబ్దాలనుండి విడుదల అవుతూన్న ప్రతి తెలుగు సినిమాకు మొదటి రోజుననే నేలటిక్కెట్టు సంపాదించగలిగాడు

రెండు-గత ఒకటిన్నర దశాబ్దాలనుండి బెజవాడనుండి అటూ యిటూ ఎడతెరిపి లేకుండా, టిక్కెట్టు లేకుండా మూడవ తరగతి రైలు పెట్టెలో కిటికీలద్వారా ఎక్కుతూ, బియ్యం బస్తాలను అవలీలగా చేరవేస్తూ, రైలు ఆగకముందే దిగుతూ...యింకాకూడా చెక్కుచెదరకుండా వున్నాడు.

అంతే, మరుక్షణంలో "వీరుడు వెంకన్నకు జై" అనే నినాదాలు ఆ వాతావరణాన్ని చీల్చివేశాయి.